EENADU, 18th May, 2017, Thursday.

# ప్రతి వర్షపుబొట్టు ఇంకేలా చేద్దాం

**గార్లదిన్నె, న్యూస్‌టుడే:** రాబోయే భావితరాల వారికి నీటి సమస్య తలెత్తకుండా నేలపై పడే ప్రతివర్షపు నీటి బొట్టును భూమిలో ఇంకేలా కృషిచేద్దామని ట్రాక్టర్‌నగర్ సంస్థ డైరెక్టర్ పీపీ రావు పిలుపునిచ్చారు. బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నెలకొల్పిన ట్రాక్టర్‌నగర్‌లో ఇంకుడు గుంతలు తీసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు శిక్షణ పొందుతున్న విద్యార్థులు, ఆకులేడు రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కేంద్రప్రభుత్వ నెలకొల్పిన సంస్థలో ఇలాంటి ఇంకుడు గుంతలతోపాటు నీటికుంటల నిర్మాణానికి త్వరలోనే కృషిచేస్తామని డైరెక్టర్ తెలిపారు. ప్రతిఒక్కరూ ఇదే స్ఫూర్తితో ఇలాంటి కార్యక్రమాలపై శ్రద్ధ చూపాలన్నారు. నీటి సమస్యలతోపాటు పచ్చదనం, పరిశుభ్రత, వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. స్వచ్ఛభారత్ పేరుతో ఇప్పటికే పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టామన్నారు.



ట్రాక్టర్‌నగర్‌లో ఇంకుడు గుంత తవ్వకం పనులు ప్రారంభిస్తున్న సంస్థ డైరెక్టర్